# స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, మే 19 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని 21వ వార్డు నల్లకుంట కాలనీలో స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. నెలరోజుల పాటు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ పారిశుద్ధ్యం అన్ని గ్రామాల్లో, వార్డుల్లో డ్రైనేజీ, రోడ్లు, పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రంగా చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా నిర్వహించడం జరుగుతుంది. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కెసిఆర్ నేతృత్వంలో అన్ని గ్రామాలు,పట్టణాలు పరిశుభ్రంగా ఉంచాలని గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు రానున్న వర్షాకాలంలో ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా ప్రత్యేకంగా కార్యక్రమం ఏర్పాటు చేసి అన్ని వార్డులను డ్రైనేజీ వ్యవస్థను, ప్రధాన రోడ్డులో డ్రైనేజీలను ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని తెలిపారు. ప్రత్యేక శ్రద్ధ వహించి కార్యక్రమంలో గద్వాల నియోజకవర్గంలో గ్రామాలలోని అన్ని గ్రామాలు,పట్టణాల్లో అన్ని వార్డుల్లో నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, కౌన్సిలర్లు మురళి, శ్రీను, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్‌నాయుడు, కోటీష్, శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కలెక్టర్


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## ప్రభుత్వ భూములు కాపాడాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి, మే 19 ప్రభాతవార్త :** శుక్రవారం ఉదయం కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి ప్రభుత్వ భూములు కాపాడాలని అధికారులను ఆదేశించారు. నారాయణపేట తహసిల్దార్‌తోకలిసి సర్వే నంబర్ 462 గల ప్రభుత్వ భూమిని పరిశీలించి పరిశుభ్రపరిచి చుట్టుతా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి తమ హద్దులలో ప్రహరీ గోడనుఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎంపిడిఓ కార్యాలయ అదనపు గదిలో నడిపే మీసేవ కేంద్ర గదిని స్వాధీనం చేసుకోవాలని ఎంపిడిఓను ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ దానయ్య, డిటి నారాయణ, ఆర్ఐ శ్రీనివాసులు, ఇంఛార్జి ఎంపిడిఓ లు ఉన్నారు.



ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్న కలెక్టర్

# వెట్టి కార్మికులు లేని జిల్లాగా మహబూబ్‌నగర్..!

### వెట్టి కార్మిక నిర్మూలన చట్టాన్ని తూ.చ తప్పకుండా అమలు చేయాలి జిల్లా కలెక్టర్ జి.రవినాయక్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 19 ప్రభాతవార్త :** ఒకప్పుడు వెట్టి కార్మిక వ్యవస్థ ఎక్కువగా ఉండేదని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. గతంలో హోటళ్లు, ఇటుక బట్టీలు, రైస్ మిల్లులు, పరిశ్రమలు తదితర ప్రాంతాలలో వెట్టి కార్మికులతో పాటు, బాల కార్మికులు ఎక్కువగా పని చేసేవారని, వివిధ ప్రాంతాల నుండి అలాగే జిల్లాలోని కార్మికులు సైతం పని చేసిన దాఖలాలు ఉన్నాయని, అయితే ప్రభుత్వం వెట్టి కార్మిక నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తీసుకువచ్చిన కఠినమైన చట్టాలు, వాటి అమలు, జిల్లా స్థాయిలో వీటి నిర్మూలనకు విజిలెన్స్ కమిటీల ఏర్పాటు, తదితర చర్యల వల్ల ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని అన్నారు. శుక్రవారం జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా వెట్టి కార్మిక వ్యవస్థపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇప్పటికి ఇంకా కొన్ని ప్రాంతాలలో అక్కడక్కడ వెట్టి కార్మికులు ఉన్న పరిస్థితులు నెలకొన్నట్లు తమ దృష్టికి వస్తున్నదని అలాంటివి లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ముఖ్యంగా కార్మికులు ఎవరిని బలవంతంగా పనులు చేయించే పరిస్థితి జిల్లాలో ఉండకూడదని, వెట్టి కార్మికులు లేని జిల్లాగా మహబూబ్‌నగర్ తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని, ఇందుకుగాను వెట్టి కార్మిక చట్టాలను, వాటిలో ఉన్న నిబంధనలను తూచ తప్పకుండా అమలు చేయాలని జిల్లా కార్మిక శాఖతో పాటు, విజిలెన్స్ కమిటి, ఇతర సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కర్ణాటక నుంచి వచ్చిన స్టేట్ రిలేషన్స్ ఇంటర్ నేషనల్ జస్టిస్ మిషన్ హెడ్ విలియం క్రిష్టఫర్ మాట్లాడుత వెట్టి కార్మిక వ్యవస్థ, మానవ అక్రమ రవాణా తదితర అంశాలను అరికట్టే విషయమై చట్టంలోని ప్రతి అంశాన్ని ప్రతి అధికారి క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా ప్రాంతాలలో వెట్టి కార్మిక వ్యవస్థ లేకుండా ఉండేందుకు విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలు చురుకుగా పని చేయాలని, శారీరక, లైంగిక, దోపిడి లేకుండా చూసుకోవాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా డిప్యూటి కమిషన్ ఆఫ్ లేబర్ చంద్రశేఖర్‌గౌడ్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, సంక్షేమ శాఖ, డిఆర్‌డిఎ అధికారులతో పాటు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి చంద్రశేఖర్, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్



సమావేశానికి హాజరైన అధికారులు

## పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది...

### -నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 19 ప్రభాతవార్త:** పర్యావరణాన్ని పరిరక్షించడానికి, సంరక్షించడానికి వ్యక్తిగత మరియు సామూహిక చర్యను ప్రోత్సహించేలా నిర్వహించే మిషన్ లైఫ్, లూఫ్ యాక్షన్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామ పంచాయతీల్లో జూన్ 4వ తేదీ వరకు మిషన్ లైఫ్ కార్యక్రమాలను విరివిగా నిర్వహించాలని ఆదేశించారు. ధరణి భగభగ మండుతోంది పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ అన్నారు. ఇకనైనా మానవళి మేల్కొనకపోతే భవిష్యత్తు అస్తవ్యస్తమవుతుందని, ప్రతి ఒక్కరు తమ జీవన విధానంలో పర్యావరణ పరిరక్షణను ఒక భాగంగా చేసుకోవాలన్నారు. మన వంతు బాధ్యతగా కాలుష్యాన్ని ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలన్నారు. మొక్కలను పెంచడాన్ని, పంచడాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని తెలిపారు. అప్పుడే ముందు తరాలకు మంచి వాతావరణాన్ని అందించిన వాళ్లమవుతామనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు తమ వంతు కృషి చేయాలని, గ్రామాల్లో ఆ విధమైన అవగాహన కార్యక్రమాలను డీఆర్డీఏ ఆధ్వర్యంలో మిషన్ లైఫ్‌లో నిర్వహించే కార్యక్రమాల పట్ల ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని అధికారులను కోరారు.





జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

# సాగునీటి ప్రాజెక్టులతో అచ్చంపేట సస్యశ్యామలం..

### -కేసీఆర్, గువ్వల బాలరాజుల చిత్రపటాలకు పాలాభిషేకం

### -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, మే 19 ప్రభాతవార్త:** ఉమా మహేశ్వర, శ్రీ చెన్న కేశవ, మద్ది మడుగు అంజన్న సాగునీటి ప్రాజెక్టులతో అచ్చంపేట ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చారు. ఉమా మహేశ్వరం ఫేజ్-1, ఫేజ్-2 ప్రాజెక్టుల నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట ప్రాంత ప్రజలు బీడు భూములతో కాకుండా పచ్చని పంట పొలాలతో వారిని సంతోష పెట్టేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో అచ్చంపేట ప్రాంతానికి సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతన్నల పాదాలు కడుగుతామని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గం సాగునీటి రంగంలో అగ్రగామిగా నిలిపి ఈ ప్రాంత ప్రజల కష్టాలను తీరుస్తామని పేర్కొన్నారు. ఉమా మహేశ్వర ఎత్తి పోతల పథకానికి రూ.1534 కోట్లతో నిర్మించి 57200 ఎకరాలకు సాగునీరు అందిస్తామని, ఫేజ్-2లో అమ్రాబాద్ మండలం మన్ననూరు సమీపంలో చెన్నకేశవ రిజర్వాయర్‌ని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్‌తో శంకుస్థాపన పనులకు భూమి పూజ చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.60 సంవత్సరాలుగా పాలించిన నాయకులు అచ్చంపేట ప్రాంతానికి ఎకరా భూమికి కూడా సాగునీరు అందించలేదని విమర్శించారు. అంతకు ముందు మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి, రంగాపూర్ నిరంజన్‌షా వలి దర్గా, ఉమా మహేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతుకు ముందు ఎమ్మెల్యే గువ్వల బాలరాజును గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ ఛైర్మన్ నరసింహగౌడ్, మద్దిమడుగు ఆలయ కమిటీ ఛైర్మన్ డాక్టర్ విష్ణుమూర్తి, ఉమా మహేశ్వర ఆలయ కమిటీ ఛైర్మన్ కందూరి సుధాకర్, ఎంపీపీ శాంతభాయి లోక్యనాయక్,మార్కెట్ కమిటీ ఛైర్మన్ అరుణ, నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, నరసింహ, రాంబాబు, పర్వతాలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజును గజమాలతో సన్మానిస్తున్న దృశ్యంగ

## చిట్యాలలో సింగిల్‌విండో చైర్మన్ వెంకట్రావుపై 6ఎ కేసు నమోదు..!

### - భవిష్యత్తులో సీఎంఆర్ కేటాయింపు రద్దు చేస్తాం...

### - జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్



జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్‌ను కలిసిన బీజేపీ జిల్లా బృందం సభ్యులు

**వనపర్తి ప్రతినిధి,మే 19 ప్రభాతవార్త:** చిట్యాల గ్రామంలో సర్వే నెం.133 లో వనపర్తి సింగి ల్‌విండో ఛైర్మన్ బి.వెంకట్రావు సతీ మణి శ్రీమతి బి. శారదమ్మ పేరిట నిర్మాణం చేసిన రే కుల షెడ్‌కు అక్ర మంగా సీఎంఆర్ కేటా యింపులపై ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్యల గురించి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా బృందం జిల్లా కలెక్టర్ గౌ.తేజస్ నందలాల్‌పవర్‌ని కలిశారు.ఈసందర్భంగా తనను కలిసిన బీజేపీ బృందంతో జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి సింగిల్‌విండో ఛైర్మన్ బి.వెంకటరావు సతీమణి బి.శారద్మకు చెందిన రేకులషెడ్డు మిల్లుపై 6ఏ కేసు నమోదుచేశారని,ఆ మిల్లు యొక్క ఓనర్‌పై కేసు నమోదు చేయడం జరుగుతుందని, భవిష్యత్తులో ఆ రైస్ మిల్లుకు సీఎంఆర్ కేటాయింపులు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గారిని కలిసిన బృందంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ జింకల కృష్ణయ్య, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి అండ్ మీడియా ఇన్‌చార్జి పెద్ది రాజు, వనపర్తి అసెంబ్లీ కరీంనగర్ శ్రీనివాస్‌గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు బోయల రాము తదితరులు ఉన్నారు.

## నేడు మహబూబ్‌నగర్ జిల్లాకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

### - ఏర్పాట్లు పరిశీలించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు, నాయకులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే19,ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాకు శనివారం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి రానున్న నేపథ్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రి కిషన్‌రెడ్డి మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ నుంచి విశాఖపట్నానికి రైలును ప్రారంభించనున్నారు. ఈమేరకు శుక్రవారం బీజేపీ నేతలు మమబూబ్‌నగర్ స్టేషన్‌లో ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో సమావేశమయ్యారు. బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఉంటుదని అనంతరం నూతన ట్రైన్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాకుల బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు పి సత్యం, జిల్లా కోశాధ్యక్షుడు పాండురంగారెడ్డి, జిల్లా కార్యాలయ ఇన్‌చార్జి సుబ్రహ్మణ్యం,మున్సిపల్ ఇన్‌చార్జి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు నారాయణయాదవ్,హరినాథ్ పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న బీజేపీ నేతలు

## పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి స్థల పరిశీలన

**గద్వాల ప్రతినిధి, మే 19 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల బాలికలకు అదనపు తరగతుల గదుల కోసం పక్కనే ఉన్న శిథిలావస్థకు చేరిన ఆర్అండ్‌బి కార్యాలయంను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిల సౌకర్యార్థం అదనపు గదుల నిర్మాణం చేయడం కోసం పక్కనే ఉన్న శిథిలావస్థకు చేరిన ఆర్ అండ్‌బి కార్యాలయాన్ని తొలగించి ఆ ప్రాంతంలో విద్యర్థులకు అదనపు గదులు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికల కోసం అదనపు గదులను, కంపౌండ్‌వాల్ నిర్మాణం, స్టోర్‌రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల నుండి ఉన్నత పాఠశాలకు చదువుకోవడానికి వచ్చే విద్యార్థినిల కోసం అదనపు గదులను ఏర్పాటు చేసి వచ్చే విద్యార్థి సంవత్సరానికి విద్యార్థినిలకు అన్ని మౌలిక సదుపాయాలతో అదనపు తరగతి గదులను ఏర్పాటు చేయలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, కౌన్సిలర్లు మురళి, శ్రీను, గద్వాలటౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్‌నాయుడు, కోటేష్, శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





అదనపు గదుల నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే,కలెక్టర్

# పాలమూరులో స్థానాలు సాధిస్తాం..!

### డిసిసి అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి

### రాజీవ్‌గాంధి యూత్ ఆన్‌లైన్ క్విజ్ బ్రోచర్ విడుదల

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 19 ప్రభాతవార్త :** హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌కు స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా రాజీవ్‌గాంధి యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను నిర్వహించనున్నట్లు మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూదన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంపిటిషన్ నిర్వహిస్తున్నా బహుమతుల ఎంపికను నియోజకవర్గాల వారిగా ఎంపిక చేస్తామని తెలిపారు. యువత మేధో సామర్థ్యాన్ని గుర్తించి వారిని ప్రోత్సహించడం, జనరల్ నాలెడ్జ్‌ను మెరుగుపరచుకునే విధంగా చేయడం, సాంప్రదాయక విద్యా విధానాల పరిధిని దాటి విభిన్నంగా ఆలోచింపజేయడం,భారతదేశ చరిత్ర, తెలంగాణ చరిత్ర, తెలంగాణ ఉద్యమం వంటి వాటిపై అవగాహన కలిగి ఉండేలా ప్రోత్సహించం కోసం క్విజ్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. క్విజ్ పోటీలో పాల్గొనే వారు జూన్ ఒకటో తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.జూన్ రెండో తేదీన పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

నియోజకవర్గంలో మొదటి బహుమతి ల్యాప్‌టాప్, రెండవ బహుమతి స్మార్ట్‌ఫోన్, మూడవ బహుమతి ట్యాబ్‌తో పాటు, పది స్మార్ట్ వాచ్‌లు ఉంటాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఓ మహిళకు ఎలక్ట్రికల్ స్కూటీని బహుమతిగా ఇవ్వనున్నట్లు చెప్పారు. కాంపిటిషన్‌లో పాల్గొనేవారు రిజిస్ట్రేషన్ వెబ్‌లింకుతో కూడిన ఎస్ఎంఎస్‌ను పొందటానికి 7661899899కు మిస్డ్‌కాల్ ఇవ్వాలని తెలిపారు. రిజిస్ట్రేషన్లకు చివరి తేదీ జూన్ 1 అని పేర్కొన్నారు. ఈ కాంపిటిషన్‌లో 16 నుంచి 35 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చిన జిఎంఆర్ అదేవిధంగా వివిధ కారణాలతో కాంగ్రెస్ పార్టీని వీడినవారు తిరిగి పార్టీలోకి రావాలని జిఎంఆర్ కోరారు. పార్టీలో చేరే వారికి సముచిత గౌరవం కల్పిస్తామని తెలియజేశారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం తర్వాత కెసిఆర్‌లో అభద్రతా భావం పెరిగిపోయిందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీని తేలిగ్గా తీసుకునే కెసిఆర్ ఇప్పుడు కాంగ్రెస్ అంటే భయపడిపోతున్నారంటే రేపు తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని అర్థమైందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో 14కు 14 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్,జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, రాఘవేంద్రరాజు, పార్టీ అనుబంధ సంఘా జిల్లా అధ్యక్షులు సాయిబాబా, రాములు యాదవ్, జహీర్ అక్తర్, బెనహర్, సిరాజ్‌ఖాద్రి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముకుందం రమేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అవేజ్, జోగి రమేష్ పాల్గొన్నారు.





క్విజ్ పోటీల బ్రోచర్లు విడుదల చేస్తున్న డిసిసి అధ్యక్షుడు జిఎంఆర్

## ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి..

### మణిదీపికను అభినందించిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 19 ప్రభాతవార్త :** జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన ఫణిరాజ్, సుభాషిణి దంపతుల కుమార్తె తోక మణిదీపిక ఇంటర్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 468 మార్కులతో తెలంగాణ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చిన సందర్భంగా తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇంటికి పిలిచి విద్యార్థినిని సత్కరించారు. చదువుతోనే ఏదైనా సాధించవచ్చని అమ్మాయిలు ఇంకా ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. చదువు ఒక్కటే మార్గమని అందుకే చదువుకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. అనంతరం మణిదీపికకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.



మణిదీపికను అభినందిస్తున్న విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

## చుం చుం బాబాపై చర్యలు తీసుకోవాలి..

### ప్రభుత్వ స్థలంలో అక్రమ దర్గాలు

### మంత్రాలు, చేతబడులను అరికట్టాలి

### జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన హిందూవాహిని కార్యకర్తలు



కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న హిందూవాహిని కార్యకర్తలు

**వనపర్తి ప్రతినిధి, మే 19 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పరిధిలో రాజానగరంలో ప్రభుత్వ స్థలంలో కొత్తగా నిర్మించిన దర్గా నిలిపివేయాలని హిందూవాహిని జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో హిందూవాహిని విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్ మాట్లాడుతూ ఈ మధ్యలో గుర్తు తెలియని వ్యక్తులు వనపర్తికి వచ్చి బురిడి బాబాల వేషంతో వచ్చి ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలు నిర్మించి అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పడం జరిగింది. ఇటీవలే రాజానగరం శివారు ప్రాంతంలో గల ఒక ప్రభుత్వ స్థలంలో ఎక్కడి నుంచి వచ్చిన ఒక బాబా రోగాలను నయం చేస్తానని వికృత చేష్టలు చేస్తుంటే అక్కడి ప్రజలు హిందూ వాహిని కార్యకర్తలకు సమాచారం ఇవ్వడంతో వెళ్లి చూశారు. అక్కడికి వెళ్లి చూస్తే పిల్లలు లేని వారికి పిల్లలయ్యేలా చేస్తా, మీరు కష్టపడకుండా చాలా సులభంగా ఆదాయం వచ్చేలా చేస్తా, మీకు దయ్యం పడితే విడిపిస్తా, మిమ్మల్ని ఎవరైనా మోసం చేస్తే వారికి చేతబడి ద్వారా మీ కష్టాలను దూరం చేస్తా, కరోనా కన్న అతి భయంకర వ్యాధులను నయం చేస్తానని వచ్చిన ప్రజలను మోసం చేస్తూ కంట్లో నిమ్మకాయ రసాన్ని పిండి, నిమ్మకాయని కడుపుమీద పెట్టి ఒక పెద్ద తల్వార్‌తో నిమ్మకాయని కోస్తున్నాడు. వచ్చిన ప్రతి ఒక్కరు ఆయనకు కానుకగా ఒకకోడి లేదా ఒక గొర్రె పిల్లను ఇవ్వమని తీసుకుంటున్నాడు. వేలకు వేలు కూడా దోచుకుంటున్నాడు. అమావాస్య,పౌర్ణమి వస్తే చాలా రోడ్లమీద దిష్టితీసి పడేసిన పదార్థాలు కనబడుతున్నాయి. అక్కడి జనాలు వనపర్తి ప్రాంతం ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో తాడిపత్రిలో నర్సింగపల్లి శివారులో ఇలాంటి వాటిపై గత కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష కట్టడాన్ని ఆపమని స్టే ఆర్డర్ ఇచ్చినా - మిగతా2లో..

## ఘనంగా సుందరయ్య వర్ధంతి

**కల్వకుర్తి, మే 19 ప్రభాతవార్త:** కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలను కల్వకుర్తి పట్టణంలోని యూటీఎఫ్ భవన్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంప్లాయిస్ వాయిస్ మాసపత్రిక ఎడిటర్ కె. వెంకటేశ్వర్లు ముఖ్య వక్తగా హజరై సుందరయ్య జీవిత చరిత్ర ముఖ్య ఘట్టాలను వివరించారు.



సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికి బ్రతికినన్ని రోజులు వ్యవసాయ కూలీలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశారని, నిరాడంబర జీవితం గడిపారన్నారు. సుందరయ్య 3సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి ఎంపీగా గెలిచి పిల్లలు పుడితే స్వార్థం ఏర్పడుతుందని పెళ్లికి ముందే ఆపరేషన్ చేయించుకొని తన ఆస్తినంతా పార్టీ కోసం, ప్రజల కోసం ఖర్చు చేసి ప్రజల కోసం బ్రతికిన ప్రజల మనిషి అని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారని గుర్తు చేశారు. అనంతరం ఆయన జీవిత చరిత్రపై ముద్రించిన పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పరుశరాములు, అధ్యయన కమిటీ కన్వీనర్ ఏపీ మల్లయ్య, నాయకులు చిన్నయ్య, నెహ్రుప్రసాద్, శ్రీనివాసులు, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, బాలరాజు, శ్రీనివాసులు, జగన్, చెన్నకేశవులు, బాల మల్లయ్య తదితరులు ఉన్నారు.

## కంటి సమస్యలున్నవారు పరీక్షించుకోవాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మిరవీందర్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే19,ప్రభాతవార్త :** కంటి సమస్యలున్నవారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు జరిపించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మిరవీందర్ ప్రజలకు సూచించారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డు వెంకటేశ్వర కాలనీలో కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు. 18ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయుచకోవాలని కోరారు. వైద్యులు పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి ఉచితంగా కండ్ల అద్దాలు, ఆపరేషన్లు కూడా చేస్తారని తెలిపారు. అనంతరం వెంకటేశ్వరకాలనీలో మిషన్ భగీరథ అధికారులు వేస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక రామ్మోహన్, కౌన్సిలర్లు శశికిరణ్, బుక్కా మహేశ్, ఏఈ ప్రవీణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## కెసిఆర్ చిత్రపటానికి విఆర్ఎల క్షీరాభిషేకం

**కోయిల్‌కొండ, మే 19 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఎ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడంతో మండలంలోని విఆర్ఎలు శుక్రవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి, నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి చిత్రపటానికి వారు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల విఆర్ఎల సంఘ నేతలు బి.సురేష్, ఆనంద్‌లు మాట్లాడుతూ విఆర్ఎల క్రమబద్దీకరణకు విధి విధానాలను ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులను ఆదేశించడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. విఆర్ఎల జెఎసి రాష్ట్ర పిలుపు మేరకు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి క్షీరాభిషేకం చేయడం జరుగుతుందన్నారు. ఆరు సంవత్సరాల నిరీక్షణ నేడు ఫలించిందన్నారు. విఆర్ఎలందరికి పేస్కేలు, ప్రమోషన్లు ఇస్తానని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం విఆర్ఎలందరికి సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో విఆర్ఎల సంఘం మండల అధ్యక్షులు భీమయ్య, నాయకులు హన్మంతు, కృష్ణయ్య, ఆంజనేయులు, బాల్‌రాజ్, వెంకటేష్, శేఖర్, వెంకట్‌రాములు, ఎం. ఆంజనేయులు, చెన్నమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సంజీవులు..

**మాతృమూర్తి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే**

**గద్వాల ప్రతినిధి, మే 19 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం గద్వాల మండల పరిధిలోని శెట్టి ఆత్మకూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సంజీవులు మాతృమూర్తి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి మరణించారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, వారి స్వగృహం చేరుకుని ఆమె పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపిపి ప్రతాప్‌గౌడ్ పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కబీర్‌దాసు నర్సింలు

**ధరూర్, మే 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామంలో చెరువులో కరెంటు షాక్ తగిలి మృతి చెందిన మత్స్యకారుడు సత్యారం రంగన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సానుభూతి తెలిపిన వారిలో జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కబీర్‌దాస్ నర్సింహులు అనంతరం సత్యారం రంగన్న వారి కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేసి తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కబీర్ దాస్ నర్సింహులు ఉన్నారు. కార్యక్రమంలో గద్వాల తాలూకా అధ్యక్షులు టిఆర్ఎస్ జగదీష్, యువజన జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ పాండు, గద్వాల తాలూకా ప్రధాన కార్యదర్శి దడవాయి నర్సింహులు, జిల్లా జాయింట్ సెక్రటరీ కొత్తఅంజి, జిల్లా జాయింట్ సెక్రెటరీ మెంబర్ నర్సింహులు, కెకెభాయ్, గద్వాల పట్టణ ఉపాధ్యక్షులు మధు, ధరూర్ మండల అధ్యక్షులు తిప్పన్న, నెట్టెంపాడు మత్స్యకార సంఘం అధ్యక్షులు మల్లేష్ పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాల పరిశీలన



**కోయిల్‌కొండ, మే 19 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ఐకెపి డిపిఎం చెన్నయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యానిన రైతులు పూర్తిగా ఆరబెట్టుకుని వరి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. వడ్లు తాలు లేకుండా ఉండాలన్నారు. వరిధాన్యం నాణ్యతతో ఉంటే గిట్టుబాటు ధర బాగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఐకెపి ఎపిఎం విజయకుమారి, ఐకెపి సిసిలు మల్లేష్, కేశవులు, నరేష్, బద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాయపల్లికి నెరవేరనున్న డబుల్ బెడ్‌రూంల కళ..!

**-డబుల్‌బెడ్‌రూంల నిర్మాణానికి రూ.3.27కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం**
**-వివిధ పనులకోసం మరో రూ.20లక్షలు మంజూరు**
**-ఇదివరకే ఎన్‌ఆర్‌జిఎస్ కింద పూర్తయిన రూ.40లక్షలు పనులు**
**-ఎమ్మెల్యే ఆలకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు**

**దేవరకద్ర,మే 19 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామానికి డబుల్‌బెడ్‌రూంల కళ రానుంది. గ్రామానికి డబుల్ బెడ్‌రూంల నిర్మాణాలకు ప్రభుత్వం రూ.3కోట్ల 27లక్షల 60వేల రూపాలయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు అట్టి నిధుల ప్రొసెడింగ్‌ను గ్రామానికి ఇదివరకే అందింది. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవతోనే ఇది సాధ్యమైంది. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తపరుస్తున్నారు. గ్రామానికి డబుల్‌బెడ్‌రూంలను మంజూరు చేయాలని గతంలో సర్పంచ్ సక్కరి అంజనేయులు అధ్వర్యంలో సమస్యను గ్రామస్థులు ఎమ్మెల్యే ఆల దృష్టికి తీసుకవచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే గ్రామానికి డబుల్‌బెడ్‌రూంలను మంజూరు చేయిస్తానని హామి ఇచ్చారు. అట్టి హామి ప్రకారం గ్రామ సమీపంలోని ప్రభుత్వ స్థలంలో దాదాపు 65 డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణానికి గాను ఈ నిధులను ఎమ్మెల్యే మంజూరు చేయించారు. దీంతో సర్పంచ్ సక్కరి అంజనేయులుతో పాటు గ్రామస్థులు ఆనందం వ్యక్తపరిచారు.



వెంకటాయపల్లి గ్రామం

**గ్రామానికి రూ.20లక్షలు మంజూరు..**

వెంకటాయపల్లి గ్రామానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రెండవసారి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత రూ.20లక్షలను తన సొంత నిధులను మంజూరు చేశారు. ఇందులో రూ.5లక్షలు గ్రామం నుండి చౌదర్‌పల్లి స్టెజి వరకు లింక్ రోడ్డు మరమ్మతులకు కెటాయించారు. అలాగే రూ.5లక్షలు కురుమయాదవుల కమ్యూనిటి హాల్‌కు, రూ.5లక్షలను ఎస్సీ కమ్యూనిటి హాల్‌కు, గ్రామంలో సిసి రోడ్ల ఏర్పాట్ల కోసం రూ.5లక్షలను కెటాయించారు. ఇది ఇలా ఉండగా ఇదివరకేదాదాపు రూ.40లక్షల నిధులను ఎన్‌ఆర్‌జీఎస్‌కు ఎమ్మెల్యే మంజూరు చేశారు.

**ఆపదభాందవుడు ఎమ్మెల్యే ఆల:**



వెంకటాయపల్లికి డబుల్‌బెడ్‌రూంల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం ఎంతో సంతోషంగా ఉంది. దీంతో డబుల్‌బెడ్‌రూంల విషయంలో గ్రామస్థుల కల నెరవేరనుంది. గ్రామానికి ఇంతవరకు ఎమ్మెల్యే రూ.60లక్షల నిదులను మంజూరు చేయడం జరిగింది. గ్రామాభివృద్ధి విషయంలో సహకరిస్తూ ఎమ్మెల్యే గ్రామస్థుల పాలిట ఆపద్బాంధవుడిగా నిలిచారు. దీంతో గ్రామస్థుల తరపున ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఎప్పుడు ఎమ్మెల్యేకు గ్రామస్థులు రుణపడి ఉంటాం.

**- సర్పంచ్ సక్కరి అంజనేయులు**

## గొర్రె కాపరుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...

**-2వ విడత గొర్రెల పంపిణీ అవగాహన సదస్సుకు హాజరైన ఎమ్మెల్యే**

**వెల్దండ,మే19 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ గొర్రె కాపరుల సంక్షేమ అభివృద్ధికి అనేక విధాలుగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఎవీఆర్ గార్డెన్‌లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 2వ విడత గొర్రెల పంపిణీ నియోజకవర్గ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ గొల్లకుర్మల అభివృద్ధికై వినూత్నమైన ఆలోచనలతో రాష్ట్రంలో గొర్రెల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, మొదటి విడత పూర్తి చేసుకొని 2వ విడతకు ప్రభుత్వం సిద్ధమైందని, రాష్ట్రంలో 2వ విడత అవగాహన సదస్సు మొట్ట మొదటిసారిగా కల్వకుర్తి నియోజకవర్గంలో నిర్వహించామని, 4853మందికి పంపిణీ చేస్తున్నారని, 1218 కల్వకుర్తికి, 866 వెల్దండకు, చారకొండకు 146, తలకొండ పల్లికి 874, మాడ్గుల 1367, ఆమనగల్లుకు 680, కడ్తాల్‌కు 597 యూనిట్లు మంజూరైనట్లు, జూన్ మొదటి వారంలో లబ్ధిదారులకు యూనిట్లు అందజేస్తున్నామన్నారు. దేశంలోనే ఏరాష్ట్రంలో గొర్రె కుర్మల అభివృద్ధికై ఎవ్వరు కృషి చేయలేదని, తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ 2018లో పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. లబ్ధిదారులు రూ.43750కు బ్యాంక్‌లో డీడీలు చెల్లించాలని సూచించారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. కార్యక్రమంలో జేడీలు రమేష్, అంజిలప్ప, జగదీశ్వరి, సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, సీఐ రామకృష్ణ, పెద్దయ్యయాదవ్, జూపల్లి వెంకటయ్య, వైద్యులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్‌ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సుడిగాలి పర్యటన...



గామంలో పర్యటిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



వృద్ధుడిని అప్యాయగా పలుకరిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**కల్వకుర్తి,మే 19 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి శుక్రవారం సుడిగాలి పర్యటించారు. గ్రామంలోని జాతిపితి మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యంగంపల్లి గ్రామంలోని ఆలయాలాభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, గ్రామంలోని వాడ వాడన తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను తెలుసుకొని ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలోని చిరు వ్యాపారస్థులకు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కల్వకుర్తి పట్టణంలోని చిరు వ్యాపారస్థులకు వేసవి కాలం దృష్ట్యా ఎండకు ఇబ్బందులు కలుగకుండా గొడుగులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యంగంపల్లి గ్రామస్తులు, యువకులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఆది-శిలా క్షేత్రంలో అమావాస్య పూజలు..

**మల్దకల్, మే 19 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల భక్తులు నమ్మే ఇలవేల్పు మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని సందర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన హరికథ కార్యక్రమంలో నర్తనశాల హరికథను ప్రముఖ భాగవతార్ హెచ్‌ఎం సుధాకర్ ఆలపించగా ఆంజనేయులు, హార్మోనియం బండలయ్య మృదంగం వాద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా భక్తులకు ఉదయం కాకతీయ టెక్నోస్కూల్ గద్వాల, పెద్దపల్లి గ్రామానికి చెందిన సత్యన్న అన్నదానం చేశారు. రాత్రి భజన నిర్వహించే భక్తులకు శివ శివాని టెక్నో స్కూల్ శాంతినగర్ వారిచే అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణమాన్య పట్వారి ప్రహ్లాదరావు, కార్యనిర్వహణాధికారి సత్యచంద్రారెడ్డి, భక్తులు మధుసూదన్‌రెడ్డి, బాబురావు, చంద్రశేఖర్‌రావు, నాగరాజుశర్మ, పద్మారెడ్డి, శ్రీను, ఎల్కూరు శేఖరయ్య, డైరెక్టర్ సవరన్న, చంద్రశేఖర్‌రెడ్డి పూజారులు పాల్గొన్నారు. టిఆర్ఎస్ నాయకులు పెద్దపల్లి అజయ్, దంపతులు పెళ్లిరోజు సందర్బంగా తిమ్మప్ప స్వామిని దర్శించుకున్నారు. వారిని ఆలయ చైర్మన్ శేషవస్త్రంతో సన్మానించారు.



హరికథను ఆలపిస్తున్న ప్రముఖ భాగవతార్ హెచ్‌ఎం సుధాకర్

## కమిషనర్‌పై అసభ్య పదజాలం..

**- నిరసనగా జడ్చర్లలోని అంబేద్కర్ చౌరస్తాలో పారిశుధ్య కార్మికుల ఆందోళన**

**- బీఆర్ఎస్ నేతపై పోలీసులకు ఫిర్యాదు చేసిన కమిషనర్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే19,ప్రభాతవార్త :** తమ విధులు నిర్వర్తించేందుకు వచ్చిన పారిశుధ్య కార్మికులపై, పనుల పరిశీలనకు వచ్చిన మున్సిపల్ కమిషనర్‌ను స్థానిక బీఆర్ఎస్ నేత అసభ్య పదజాలంతో దూషించడంతో మాటా మాటా పెరగడంతో సదరు నేతపై కమిషనర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే..జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా 18వ వార్డులో పారిశుధ్య పనుల సందర్శనకు కమిషనర్ మహెమూద్ షేక్ సిబ్బందితో కలిసి వెళ్లారు. ఈ క్రమంలో నిమ్మబావిగడ్డకు చెందిన బీఆర్ఎస్ నేత మసియోద్దీన్ మున్సిపల్ కార్మికులను అసభ్య పదజాలంతో దూషించారు. కార్మికులను తిట్టడం సరికాదని కమిషనర్ కలుగజేసుకోవడంతో మసియోద్దీన్‌తోపాటు అతని కుమారుడు కూడా కమిషనర్‌ను తమ వార్డుకు ఎందుకు వచ్చారని నిలదీశారు. ఇందులో భాగంగానే వాగ్వాదం జరిగింది. వార్డు సమస్యలపై తాము చాలాసార్లు చెప్పినా పట్టించుకోలేదని కమిషనర్‌పై అసభ్య పదజాలంతో దూషించినట్లు సిబ్బంది తెలిపారు. ఒకానొక దశలో కమిషనర్ సహనం కోల్పోయి అదే స్థాయిలో వారితో మాట్లాడినట్లు సిబ్బంది వివరించారు. మున్సిపల్ కమిషనర్‌పై బీఆర్ఎస్ నేత ప్రవర్తించిన తీరుకు నిరసనగా జడ్చర్లలోని అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ కార్మికులు ఆందోళనకు దిగారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు నిరసన చేస్తున్న కార్మికులతో మాట్లాడారు. సంఘటనపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీఆర్ఎస్ నేత, అతని కుమారుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లెనిన్ తెలిపారు.



నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం...



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మే19 ప్రభాతవార్త:** వీఆర్ఏలను రెగ్యులరైజేషన్ చేస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో వీఆర్ఎలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. వీఆర్ఎల్‌కు ఇచ్చిన మాటను సీఎం కేసీఆర్ నిలుపు కోవంతో వీఆర్ఎలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో వీఆర్ ఎలు నిరంజన్, ధర్మేందర్, బాలస్వామి, నాగరాజు, జ్యోతి హుస్సేన్, శ్రీను, అర్జునయ్య, చిన్నయ్య, కుర్మయ్య, శాంతమ్మ ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్



**వంగూరు, మే 19 ప్రభాతవార్త:** వంగూరు మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన శివశంకర్, బొడ్డుపల్లి బాల సాయమ్మలు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుల కుటుంబాలను యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య శుక్రవారం పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10వేల చొప్పున రూ.20వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పరంగా అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో మృతుల కుటుంబ సభ్యులు, గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

## సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమర్కను పరామర్శించిన టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్



**నవాబ్‌పేట, మే 19 ప్రభాతవార్త :** జడ్చర్ల నియోజకవర్గం నవాబ్‌పేట మండలంలో కాంగ్రెస్ సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా స్వల్ప అస్వస్థతకు గురి కావడంతో విషయం తెలుసుకున్న టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్కను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## చుం చుం బాబాపై చర్యలు తీసుకోవాలి..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. ప్రజలందరు పోయి దాన్ని అడ్డుకోకముందే ప్రభుత్వమే దాన్ని అక్కడ ఉన్న అమాయక ప్రజలను మోసం చేస్తున్న అలాంటి చుమ్‌చుమ్ బాబాలపై చట్టపర చర్యలు తీసుకోవాలని హిందూవాహిని వనపర్తి జిల్లా శాఖ నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు లేని ఎడల పెద్ద ఎత్తున గ్రామంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహిస్తామని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అరుణ్‌గౌడ్, పట్టణ కన్వీనర్ రోహిత్, కో కన్వీనర్ శరత్, మూర్తి, అర్జున్, పవన్, మూర్తి, విక్కి తదితర హిందూవాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు..



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు

**చిన్నంబావి, మే19,ప్రభాతవార్త :** చిన్నంబావి మండల కేంద్రంలోని ఆగ్రోస్ విత్తన దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి రాకేశ్వర్ గౌడ్, ఏడీఏ చంద్రశేఖర్ ఎస్సై వస్త్రం నాయక్ తనిఖీలు నిర్వమించారు. మండలం కేంద్రంలోని ఆయా దుకాణాల్లో ఉన్న విత్తన నిల్వలను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన విత్తనాలు, మందులకు బిల్లులు తప్పనిసరి ఇవ్వాలన్నారు. రైతులు కూడా ప్రభుత్వం గుర్తింపు పొందిన, లైసెన్స్ కలిగిన దుకాణాల్లోనే కొనుగోలు చేయాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన సింగిరెడ్డి వాసంతి



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న సింగిరెడ్డి వాసంతి

**పెద్దమందడి, మే 19 ప్రభాతవార్త:** గురువారం మణిగిల్ల గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పలుస ఎల్లగౌడ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం హార్ట్ స్ట్రోక్‌తో మరణించాడు ఈ వార్త తెలుసుకుని మణిగిల్ల గ్రామానికి చేరుకున్న సింగిరెడ్డి వాసంతి ఎల్లగౌడ్ అకాల మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అలాగే అచ్యుతపూర్ గ్రామవాసి గొర్లకాపర్ల డైరెక్టర్ కొండయ్య మాతృమూర్తి మృతి చెందడం పట్ల సింగిరెడ్డి వాసంతి సానుభూతి తెలిపి అచ్యుతాపురం గ్రామాన్ని సందర్శించారు. రెడ్డి వాసంతి వెంట జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, జిల్లా రైతు సమన్వయ అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జిల్లా శిక్షణ కమిటి అధ్యక్షుడు పురుషోత్తమరెడ్డి, మణిగిల్ల ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ మద్దిలేటి, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య, మాజీ సర్పంచ్ కొండా రవిందర్‌రెడ్డి, వనపర్తి మండల రైతు సంఘం అధ్యక్షుడు నరసింహ, సంగమేశ్వర్‌గౌడ్, బాలకృష్ణ, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి, మే 19 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామానికి సంబంధించిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతులమీదుగా సంజమ్మ భర్త చిన్న తిమ్మన్నకు చికిత్స నిమిత్తం రూ. 22 వేలు, ఏకాంబరెడ్డి తండ్రి హేమంత్‌రెడ్డికి చికిత్స నిమిత్తం రూ. 21,500ల చెక్కును అందజేశారు. ఆరోగ్య పరిస్థితి బాలేక ఆసుపత్రిలో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధికి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న వారికి లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి గోపాల్‌రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ హైదర్, బిఆర్ఎస్ నాయకులు తూం కృష్ణారెడ్డి, భాస్కర్, మహేష్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎంపిపి ఆర్థిక సాయం



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**పెద్దమందడి, మే 19 ప్రభాతవార్త:** పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామంలోని చుక్క రాములమ్మ (85) అనారోగ్యంతో మృత చెందింది. సమాచారం తెలుసుకున్న టిఎంఆర్ యువసేన నాయకులు పెద్దమందడి ఎంపిపి తూడి మెగారెడ్డికి సమాచారం ఇవ్వగా వారికి ప్రగాఢ సంతాపం తెలుపుతూ దహన సంస్కారాల నిమిత్తం రూ.5 వేలు స్థానిక ఉపసర్పంచ్ డి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో మృతురాలు కొడుకు ఎస్. వెంకటన్నకు అందజేశారు. కార్యక్రమంలో వాకిటి రవి, గోవిందుయాదవ్, కె.సురేష్‌గౌడ్, జె.బాలకృష్ణ యాదవ్, సుక్క ఆంజనేయులు, ఎం. రమేష్, మాజీ ఎంపిటిసి వెంకటమ్మ, కొనమోని వెంకటన్న, సుక్క వెంకటన్న, సుక్క ఆంజనేయులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే19, ప్రభాతవార్త:** పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా జడ్చర్లలోని సీఐటీయూ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ దేశ కమ్యూనిస్టు ఉద్యమ ప్రసిద్ధి నేతల్లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఒకరన్నారు. ఉద్యమానికి ఆయన అందించిన అనేక సేవల్లో రెండు ప్రధానమైనవి..పార్టీ నిర్మాణంలో ఆయన నిర్వహించిన పాత్ర, గ్రామ సీమల్లో వ్యవసాయ సమస్యలపై ఆయన రూపొందించిన దృక్పథం అన్నారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం వినియోగించబడిన అమీర్ హైదర్‌ఖాన్ అరెస్ట్ తర్వాత ఆయన నిర్మాణ దక్షత పేరుగాంచింది. ఆయన పార్లమెంట్ సభ్యుడైనప్పటికీ సైకిల్‌పై వెళ్లేవారని, ఆయన సైకిల్‌పై వస్తున్నారని తెలిసి అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పార్లమెంట్ ఆవరణలో సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేసి నట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కావలి పరశురాం, నాగరాజు, రాములు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Mr. Zafar Ali Khan S/O Late Abdul Aziz Khan , Aged about 67 years Occ: Business C/O H.No.8-1-21/108, Flat No. 302,Hamid Residency Surya Nagar, Back of Shalimar Sweet Shop, Tolichowki, Golkonda, Hyderabad -8 T.S. is absolute owner and possessor of Plot No.317, in Sy. Nos, 117 &120 admeasuring 266 Sq.Yards situated at Kucharkal Village & G.P. formerly Balanagar Mandal Now Rajapur Mandal, Mahabub Nagar Dist T.S,has lost his Original Sale Deed bearing 6206/2009 Dt.1/10/2009 registered at SRO Jadcherla, Mahabubnagar Dist on 2/5/2023 while travelling on Two Wheelers as Pillion rider from Kucharkal Village to Rajapur Mandal after visiting his Plot situated at above place. Finder may contact the undersigned immediately.

**TINGRIKA KRISNA**
ADVOCATE
#Brindavan,H.No.13.3.690/3,
Jiyaguda,Hyderabad-500 006
**Mobile: 9849169207.**

### నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**చిన్నంబావి, మే19, ప్రభాతవార్త :** చిన్నంబావి మండల కేంద్రంలోని ఆగ్రోస్ విత్తన దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి రాకేశ్వర్ గౌడ్, ఏడీఏ చంద్రశేఖర్ ఎస్సై వస్త్రం నాయక్ తనిఖీలు నిర్వహించారు. మండలం కేంద్రంలోని ఆయా దుకాణాల్లో ఉన్న విత్తన నిల్వలను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ రైస్ అందించడంలో మిల్లర్లకు జాప్యం తగదు

**- నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే19 ప్రభాతవార్త:** సి.ఎం.ఆర్.రైస్ అందించడంలో జాప్యం తగదని నాగర్‌కర్నూల్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ ఆదేశించారు. శుక్రవారం ఉప్పునుంతల మండలం ఉప్పరపల్లి గ్రామంలో ఉన్న ఎంఎఆర్ ఆగ్రో ఇండస్ట్రీస్ పారబాయిల్డ్ రైస్ మిల్లును అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ అకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. మిల్లులో ఉన్న ధాన్యాన్ని లెక్కించి నివేధికలను ఆయన పరిశీలించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణలో జాప్యం జరగకుండా చూడాలని కోరారు. మిల్లులో ఉన్న ధాన్యంపై పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి రోజు 1 ఏసీ కేలు సీఎంఆర్ రైస్‌ని అందించాలన్నారు. రైస్ సకాలంలో అందించడం, రైతుల నుంచి ధాన్యం సేకరణలో జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. మిల్లర్లతో ఏవైనా సమస్యలు వస్తున్నాయా అని రైతులతో అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు ధాన్యం సేకరణలో ఇబ్బందులకు గురి చేస్తే సమాచారం అధికారులకు అందజేయాలని సూచించారు. ఆయన వెంట జెడ్పీటీసీ ప్రతాప్ రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.



ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్

## జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షల వెల్లువ



కేక్ కట్ చేస్తున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 19 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌ఖుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది శుక్రవారం ఘనంగా ముందస్తు జన్మదిన వేడుకలను నిర్వహించి, ఇటీవలే జిల్లా కలెక్టర్‌కు కుమారుడు పుట్టిన సందర్భంగా అధికారులు, సిబ్బంది కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ సంతోషకరమైన జీవితం, ఆరోగ్యకరమైన దీర్ఘాయుష్షును ఆభగవంతుడు ప్రసాదించాలని అధికారులు, సిబ్బంది మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ సందర్భంగా జిల్లా అధి. కారులు కలెక్టర్‌కు స్వీట్లు, పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 20 శనివారం కలెక్టర జన్మదిన సందర్భంగా ఓ రోజు ముందస్తుగానే శుక్రవారం కలెక్ట రేట్‌లో జరిగిన కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్, డీఎం హెచ్ఓ సుధాకర్‌లాల్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాంలాల్, బీసీ వెల్ఫేర్ అధి కారి శ్రీధర్‌జీ, డిటీడబ్ల్యూ కమలాకర్‌రెడ్డి, పీడీ డీఆర్డీఏ నరసింహారావు, కలెక్టరేట్‌పరిపాలన అధికారి శ్రీనివాసులుతో పాటువివిధ శాఖలఅధికా రులు, కలెక్టరేట్, కలెక్టర్ వ్యక్తిగత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు, సిబ్బంది

## స్వతంత్ర జర్నలిస్టులపై ఒత్తిడి చేయడం సరైంది కాదు

**● పాలమూరు అధ్యయన వేదిక నారాయణపేట జిల్లా కన్వీనర్ ఎం.వెంకట్రాములు**

**నారాయణపేట ప్రతినిధి, మే 19 ప్రభాతవార్త:** మరికల్ మండలం చిత్తనూర్ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న జూరాల ఆర్గానిక్ ఫార్మ్స్, ఆగ్రో ఇండ్రస్ట్రీస్ అనే ఇథనాల్ కంపెనీపై స్వతంత్ర జర్నలిస్టు తులసి చందు రెండు విడియోలను యూ ట్యూబ్‌లో అప్‌లోడ్ చేశారు. మొదటి విడియో బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఇథనాల్ పాలసీ ప్రజల ఆహార భద్రతకు పెనుముప్పుగా పరిణమించనున్నదని అది ఒక బ్లాక్ హోల్ మాదిరిగా ఆహార ధాన్యాలను తినివేస్తుందని విశ్లేషించారు. రెండవ విడియోలో చిత్తనూర్ ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా దానిని రద్దు చేయాలని బాధిత గ్రామాల ప్రజలు సంవత్సర కాలంగా పోరాడుతున్న విషయాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పాలమూరు అధ్యయన వేదిక నారాయణపేట జిల్లా కన్వీనర్ ఎం.వెంకట్రాములు మాట్లాడుతూ అది తెలంగాణ బ్లాక్ హోల్‌గా మారనుందని ఈ విడియోలో అధికార టిఆర్ఎస్ ప్రభుత్వము, బిజెపి కేంద్ర ప్రభుత్వము, రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఏవి కూడా బాధిత గ్రామాల ప్రజల గోడును పట్టించుకోలేదని విశ్లేషించారు. ఈ రెండు విడియోలు విడుదలైన తర్వాత వాటిని వీక్షించిన కంపెనీ యజమానులు డైరెక్టుగాతులసి చందుకు ఫోన్‌చేసి మీరు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, అక్కడ ప్రజలు ఎవరు లేరని కొందరు రాజకీయాలు చేస్తున్నారని కావున వాటిని మీరు నిలుపుదల చేయాలని ఒత్తిడి చేశారు. ఒక మహిళా స్వతంత్ర జర్నలిస్టుపై కంపెనీ యజమానులు చేసిన ఒత్తిడి అప్రజాస్వామికం, అన్యాయం, రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ ప్రకారం ఎవరైనా తమ అభిప్రాయాలను చెప్పవచ్చు. వాటిపై భిన్న అబి. ప్రాయాలు ఉంటే వారు కూడా బహిరంగంగా ప్రెస్‌కు తెలుపవచ్చు. లేదా ప్రజల వద్దకు వ్చి తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు అంతేకాని స్వతంత్ర జర్నలిస్టులపై ఈ విధంగా ఒత్తిడి చేయడం సరైంది కాదని తెలి పారు. జర్నలిస్టులపై ఒత్తిడిచేయడం, ట్రోలింగ్‌లకు పాల్పడడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో పాలమూరు అధ్యయన వేదిక నారాయణపేట జిల్లా కన్వీనర్ ఎం.వెంకట్రాములు, కులఅసమా నతల నిర్మూలన పోరాట సమితి ఆల్‌ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మ య్య, జిల్లా కన్వీనర్ ఎస్. లక్ష్మయ్య, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కృష్ణ, జిల్లానాయకులు మహదేవ్, నారాయణ, తెలంగాణ ప్రజల పార్టీ అధ్యక్షులు మురళీకృష్ణ, అడ్వకేట్ సుదర్శన్, చిత్తనూరు యువక మండలి నాయకులు మురళి, మణివర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వ రమ్మ, ఎక్లాస్‌పూర్ యువక మండలి నాయకులు బండారి మల్లేష్, యు. రామచంద్రయ్య పాల్గొన్నారు. సమావేశంలో బాధిత గ్రామాల ప్రజలు సుమారు 300ల మంది పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

## నకిలీ విత్తనాలు అమ్మితే చట్ట ప్రకారం కఠిన చర్యలు

**నారాయణపేట ప్రతినిధి, మే19 ప్రభాతవార్త:** శుక్రవారం ఉదయం మక్తల్ మండల కేంద్రంలో సీఐ సీతయ్య, ఎస్సై పర్వతాలు, వ్యవసాయ అధికారి కలిసి సీడ్స్, ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపుల్లో ఏమైనా నకిలీ విత్తనాలు ఉన్నాయా అని ఆరా తీశారు. అలాగే సరైన ధృవపత్రాలు కలిగి ఉన్నారా లేదా అని బిల్‌బుక్స్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ సీతయ్య మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతులు వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తుంటారు. వారికి నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు అమ్మి మోసం చేస్తే షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంన హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు అమ్మి మోసం చేస్తే షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోడం జరుగుతుందని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మి పట్టుబడిన వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో ప్రతి ఒక్కరు రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. అలాగే రైతులు కూడా విత్తనాలు, ఎరువులు కొనే ముందు తప్పకుండా రశీదు తీసుకోవాలని పంట పండేంత వరకు రశీదులను జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. రైతులు విత్తనాలు కొనేముందు వ్యవసాయ అధికారులసలహాలు, సూచనలు తీసుకుని విత్తనాలు కొనాలని తెలిపారు. మండలంలో ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని వారి వివరాలను గోప్యంగా ఉంచి అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలలో వ్యవసాయ అధికారి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీ చేస్తున్న సిఐ

## వైకుంఠధామాలకు నీటి,విద్యుత్ సౌకర్యం కల్పించాలి

**కొండేరు, కోదండపురం గ్రామాలను సందర్శించిన చీఫ్ విజిలెన్స్ అధికారిణి ఉమారాణి**

**ఇటిక్యాల, మే19 ప్రభాతవార్త:** గ్రామాలలో ఏర్పాటు చేసిన వైకుంఠ ధామాలకు నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కల్పించేలా చూడాలని అదే విధంగా వర్షాకాలం వస్తుండడంతో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ సందర్భంగా గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అలాగే మొక్కలు ఎక్కువ సంఖ్యలో నాటేలా చూడాలని పల్లె ప్రకృతి వనాలు పచ్చదనంగా ఉండేలా చూసుకోవాలని చీఫ్ విజిలెన్స్ అధికారి ఉమారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని కొండేరు, కోదండపురం గ్రామాలను సందర్శించి వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్డు, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి పనులను గ్రామాలలో వేగవంతం చేసేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎపిడినాగేంద్రం, ఎంపిడిఓ రాఘవ, డివిజనల్ పంచాయతీ అధికారి వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మస్తాన్, రాజేశ్వర్, సర్పంచ్ ఈరన్న పాల్గొన్నారు.



కొండేరులో వైకుంఠ ధామాన్ని పరిశీలిస్తున్న చీఫ్ విజిలెన్స్ అధికారి రాజేశ్వరి

## డిగ్రీ కళాశాలలో కరపత్రాల ఆవిష్కరణ



కళాశాలలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 19 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో 2023-24 సంవత్సరానికి అడ్మిషన్లకు సంబంధించి కొత్తగా రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను నూతనంగా అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, జిల్లాలో ఎక్కడా లేని విధంగా డైరీ సైన్స్ కోర్స్‌తో పాటు అనేక వినూత్న కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఇంటర్మీడియట్ పూర్తైన విద్యార్థులు దోస్త్‌వెబ్ సైట్ ద్వారాకళాశాలకు వచ్చి నేరుగా అడ్మిషన్ పొందవచ్చునని, ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

**దేవరకద్ర, మే19 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాత్రి అమ్మవారి పల్లకిసేవ కార్య క్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తులు హరినామశ్శరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మ వారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.



వాసవిమాత అమ్మవారు

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. లలితా సహస్రనామ పారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళహారతి, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కనకదుర్గాదేవికి ఘనంగా మహా మంగళనీరాజనం

**దేవరకద్ర మే19 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలో శ్రీ కనక దుర్గాదేవి అమ్మవారికి శుక్రవారం మహా మంగళనీరాజనం పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక అభిషేకం, అర్చనలను నిర్వహించారు. అష్టోత్తరములతో కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. పూజా సందర్భంగా అమ్మవారిని రకరకాల పూలతో అలంకరించారు.

## బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయం



మాట్లాడుతున్న ఎర్రం గురుమూర్తి

**వెల్దండ, మే19 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే తన ధ్యేయమని ఉద్యోగ, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎర్రం గురుమూర్తి అన్నారు. వెల్దండ మండలంలోని గుండాల అంబరామలింగేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 27 నుంచి అచ్చంపేట నియోజకవర్గంలో 18 రోజుల పాటు ప్రజలతో మమేకమై ప్రజలతో జీవిత స్థితిగతులను తెలుసుకున్నామని, వెల్దండ మండలంలో ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజలను, యువతను చైతన్యవంతులను చేస్తానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ, నిరుద్యోగులకు ఇచ్చిన వాగ్ధానాలను మరిచి నేడు అందలమెక్కి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఉద్యోగ, నిరుద్యోగ జేఏసీ కమిటీ సభ్యులు ఉన్నారు.

## యువకుడు మృతి

**వెల్దండ, మే19 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన బుడుగు.నరేష్ (30)గురువారం రాత్రి రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు మండల కేంద్రంలోని సోదరుడు రాజేష్ ఇంటికి వెళ్లి ఊరి వేసుకొని మృతి చెందాడు. మృతుడు గత కొంత కాలంగా హైదరాబాద్‌లో కారు డ్రైవర్‌గా చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## కులవృత్తులను గౌరవించింది ముఖ్యమంత్రి కెసిఆర్

**మక్తల్, మే 19 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాసంలో మక్తల్ బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ అధికార ప్రతి నిధి రామ లింగం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రాలలో లేనటువంటి సంక్షేమ పథకాలను ప్రజలందరికి అందిస్తున్నఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నా రు. దేశంలో అణగారిన వర్గాలకతీతంగా పరిపాలన విధానంలో మార్పు లు, చేర్పులు చేసి ప్రతి కులవృత్తి పరంగా ప్రతి పేదోడి కుటుంబానికి లక్ష రూపాయలు ఇవ్వడంచాలా గొప్ప విషయమన్నారు. నియోజకవర్గ ఎమ్మె ల్యే చిట్టెం రామన్న రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని పేద ప్రజలందరికి వారి గడపకు వెళ్లి ప్రతి కుటుంబాన్ని కలిసి వారి బాగోగులు చూస్తున్ననాయకుడు అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు శివారెడ్డి, శేఖర్‌లు ఉన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు అసహనంతో ఉన్నారు

**- తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌దే భవిష్యత్తు**
**- ప్రజలకు సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్ పార్టీలో చేరండి**
**- మెగా రెడ్డికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పిలుపు**

**వనపర్తి ప్రతినిధి, మే 19 ప్రభాతవార్త:** తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిరుద్యోగులు, రైతులు, ఉద్యోగులు, సామాన్య ప్రజలు తీవ్ర స్థాయిలో విసుగు చెంది ఉన్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని, ప్రజలకు సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్ పార్టీలో చేరాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం యన్మంగండ్ల గ్రామంలో కొనసాగుతున్న భట్టి విక్రమార్క పాదయాత్రలో వనపర్తి నియోజకవర్గ నాయకులు, పెద్దమందడి ఎంపీపీ మెగారెడ్డి తన అనుచరులతో కలిసి భట్టి విక్రమార్కను శుక్రవారం కలిశారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని, బీఆర్ఎస్ అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడించేందుకు ప్రజలు కంకణ బద్దులై ఉన్నారని, ఈ అవకాశాన్ని నాయకులు సద్వినియోగం చేసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరాలని కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు మంచి భవిష్యత్తు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వనపర్తిలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై ఆయన ఆరా తీశారు. మెగారెడ్డి వెంట వనపర్తి ఎంపీపీ, పెద్ద మందడి మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు సత్యారెడ్డి, జిల్లా గణపురం మాజీ జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, కౌన్సిలర్ బ్రహ్మం, నాయకులు తిరుపతిరెడ్డి, గట్ల కనపురం తిరుపతయ్య యాదవ్, మణిగల శివయాదవ్ తదితరులు ఉన్నారు.



భట్టి విక్రమార్కతో భేటీ అయిన వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు

## మన ఊరు - మన బడి పనులు పూర్తి చేయాలి

● మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మన ఊరు – మన బడి పథకం కింద చేపట్టిన పనులను పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి పూర్తి చేయాలి కలెక్టర్ జిరవినాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ నూతన కలెక్టరేట్‌లో విద్యా శాఖ, ఇంజినీరింగ్ అధికారులతో పథకం అమ లుపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు పనులు పూర్తయిన పాఠశాలల, ఇంకా పూర్తి కానివి, పెండింగ్‌లో ఉన్నవి మండలాల వారీగా సంబంధిత మండల అధికారులతో కలిసి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పెయింటింగ్ వేయడానికి కొలతలు ఇవ్వని ఎంఈవోలు తక్షణమే ఆ వివరాలు అందజేయాలని సమర్పించారు. ప్రోగ్రెస్ లో ఉన్న పాఠశాలలో పనులకు సంబంధించి తక్షణమే రికార్డు చేయాలని పాఠశాలల ప్రారంభం నాటికి ఎట్టి పరిస్థితు ల్లోనూ పనులన్నీ పూర్తి చేయాలఎని ఇంజినీరింగ్ అధికారులతోపాటు విద్యా శాఖాదికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పాఠశాల పనులపై పురోగతి పెంచేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, ఇంజినీరింగ్ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఎంఈవోలు పాల్గొన్నారు.

## నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీంకు ఎంపికైన వీపనగండ్ల విద్యార్థులు



స్కాలర్‌షిప్‌కు స్కీంకు ఎంపికైన విద్యార్థులు

**వీపనగండ్ల, మే 19 ప్రభాతవార్త :** 2022 డిసెంబర్ 18వ తేదీన జరిగిన నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీంకు వీపనగండ్ల మండల ప్రభుత్వ జడ్పీ హెచ్ఎస్ పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. సిహెచ్ జయవర్ధన్, అశోక్, ఇద్దరు విద్యార్థులు స్కాలర్‌షిప్ ఎంట్రెన్స్‌లో ప్రతిభ కనబర్చి, నాలుగు సంవత్సరాల పాటు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 12 వేల రూపాయల స్కారల్‌షిప్‌కు అర్హత సాధించారు. వారి ప్రతిభను ప్రోత్సహించిన ప్రధానో పాధ్యాయునికి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సిఆర్‌పి వెంకటేష్ అభినందనలు తెలిపారు.

## ఎన్ఎంఎంఎస్ఈ ఫలితాలు విడుదల

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** డిసెంబర్ 2022లో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ఈ పరీక్ష ఫలితాలు విడుదలైనట్లు డీఈవో రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 73 మంది విద్యార్థులు ఈ పథకం కింద ఉపకార వేతనాలు పొందడానికి అర్హత పొందినట్లు వెల్లడించారు. పరీక్షి ఫలితాలను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. బీఎస్ఈటీఈఎల్ఏఎన్‌జీఏఎన్ఏ. జిఓవీ. ఇన్ లో పొందుపర్చినట్లు తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులందరికీ డీఈవో అభినందనలు తెలిపారు.

## పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మరోరోజు బ్రేక్



వీ హనుమంతరావుతో జనంపల్లి అనిరుధ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** సీఎల్పీ రాష్ట్ర నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు శనివారం కూడా బ్రేక్ పడనున్నట్లు నేతలు తెలిపారు. గురువారం నవాబుపేట మండలం రుక్కంపల్లి వద్ద భట్టి విక్రమార్క స్వల్ప అస్వస్థకు గురి కావడంతో యాత్రకు బ్రేక్ పడింది. వైద్యులతో అన్నిరకాల పరీక్షలు నిర్వహించి షుగర్ లెవెల్స్ తగ్గాయని వైద్యులు వెల్లడించారు. ఎండలకు వందల కిలోమీటర్లు నిరంతరంగా యాత్ర కొనసాగించినందుకు ఫ్లూయిడ్స్ బాగా తగ్గాయన్నారు. యాత్రలో మల్లు భట్టి విక్రమార్కను కలిసేందుకు వచ్చిన రాష్ట్ర శాసన మండల సభ్యుడుజీవన్‌రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షుడు విహనుమంతరావును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఘనంగా సుందరయ్య వర్ధంతి

**కల్వకుర్తి, మే19 ప్రభాతవార్త:** కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలను కల్వకుర్తి పట్టణంలోని యూటీఎఫ్ భవన్ లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంప్లాయిస్ వాయిస్ మాసపత్రిక ఎడిటర్ కె. వెంకటేశ్వర్లు ముఖ్యవక్తగా హ జరై సుందరయ్య జీవిత చరిత్ర ముఖ్య ఘట్టాలను వివరించారు. సుందరయ్య భూస్వామ్య కుటుం బంలో జన్మించినప్పటికి బ్రతికినన్ని రోజులు వ్యవసాయ కూలీలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశారని, నిరాడంబర జీవితం గడిపారన్నారు. సుందరయ్య 3సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి ఎంపీగా గెలిచి పిల్లలు పుడితే స్వార్థం ఏర్పడుతుందని పెళ్లికి ముందే ఆపరేషన్ చేయించుకొని తన ఆస్తినంతా పార్టీ కోసం, ప్రజల కోసం ఖర్చు చేసి ప్రజల కోసం బ్రతికిన ప్రజల మనిషి అని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారని గుర్తు చేశారు. అనంతరం ఆయన జీవిత చరిత్రపై ముద్రించిన పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పరుశరాములు, అధ్యయన కమి టీ కన్వీనర్ ఏపీ మల్లయ్య, నాయకులు చిన్నయ్య, నెహ్రూప్రసాద్, శ్రీనివాసులు, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, బాలరాజు, శ్రీనివాసులు, జగన్, చెన్నకేశవులు ఉన్నారు.

## కంటి సమస్యలున్నవారు పరీక్షించుకోవాలి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే19, ప్రభాతవార్త :** కంటి సమస్యలున్నవారు ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు జరిపించుకోవా లని మున్సిపల్ చైర్‌పర్సన్ దోరె పల్లి లక్ష్మీరవీందర్ ప్రజలకు సూ చించారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డు వెంక టేశ్వర కాలనీలో కంటి వెలుగు శి బిరాన్ని సందర్శించారు. 18ఏం డ్లు దాటిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయుచకోవాలని కోరా రు. వైద్యులు పరీక్షలు చేసి అవస రం ఉన్న వారికి ఉచితంగా కండ్ల అద్దాలు, ఆపరేషన్లు కూడా చేస్తారని తెలిపారు. అనంతరం వెంక టేశ్వరకాలనీలో మిషన్ భగీరథ అధికారులు వేస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక రామ్మోహన్, కౌన్సిలర్లు శశికిరణ్, బుక్కా మహేశ్, ఏఈ ప్రవీణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి విఆర్ఎల క్షీరాభిషేకం

**కోయిల్‌కొండ, మే 19 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఎ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణ యం తీసుకోవడంతో మండలం లోని విఆర్ఎలు శుక్రవారం మం డల కేంద్రమైన కోయిల్‌కొండ లోని స్వామి వివేకానంద చౌరస్తా ప్రాం తంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి, నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి చిత్ర పటానికి వారు క్షీరాభిషేకం చేశా రు. ఈ సందర్భంగా మండల విఆ ర్ఎల సంఘ నేతలు బి.సురేష్, ఆనంద్‌లు మాట్లాడుతూ విఆర్ఎల క్రమబద్ధీకరణకు విధి విధానాలను ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులను ఆదేశించడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. విఆర్ఎల జెఎసి రాష్ట్ర పిలుపు మేరకు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి క్షీరాభిషేకం చేయడం జరుగుతుందన్నారు. ఆరు సంవత్సరాల నిరీక్షణ నేడు ఫలించిందన్నారు. విఆర్ఎలందరికి పేస్కేలు, ప్రమోషన్లు ఇస్తానని రాష్ట్రప్రభుత్వం ప్రకటించడం విఆర్ఎలందరికి సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో విఆర్ఎల సంఘం మండల అధ్యక్షులు భీమయ్య, నాయకులు హన్మంతు, కృష్ణయ్య, ఆంజనేయులు, బాల్‌రాజ్, వెంకటేష్, శేఖర్, వెంకట్‌రాములు, ఎం. ఆంజనేయులు, చెన్నమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

# రుణాలు పొందని రైతులకు రుణాలు ఇవ్వాలి

● ప్రాధాన్యత రంగాలపై దృష్టి సారించాలి : మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 19 ప్రభాతవార్త:** బ్యాంకర్లు జిల్లాలో ప్రాధాన్యత రంగాలకు రుణాలు ఇచ్చే విషయంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల సమావేశంలో బ్యాంకుల అనుసంధానంతో జిల్లాలో అమలు చేస్తున్న వివిధ పథకాల కింద యూనిట్ల గ్రౌండింగ్‌పై ఆయన బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. గడిచిన మూడు నెలలు జిల్లాలో అన్ని రంగాలలో బ్యాంకర్లు మంచి ప్రతిభ చూపించడం పట్ల ఆయన బ్యాంకర్లను అభినందించారు. ప్రత్యేకించి హాస్టల్లో చదువుతున్న విద్యార్థుల ఉపకార వేతనాలకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్ల ఓపెనింగ్‌లో బ్యాంకర్లు బాగా పని చేశారని అభినందించారు. తక్కిన విద్యార్థులు అందరిచేత కూడా అకౌంట్లు ఓపెన్ చేయించాలని, వచ్చే సంవత్సరం ఇవి ఉపయోగపడతాయని అన్నారు. గ్రామీణ స్థాయిలో ఆర్థిక అవగాహన కార్యక్రమాన్ని ఇంకా పెంచాలని, సక్రమంగా నిర్వహిస్తే గ్రామ ప్రాంతాల్లో ప్రజలు ఆర్థిక అంశాల పట్ల మంచి అవగాహన పొందేందుకు ఆస్కారం ఉందని అన్నారు. 2022,23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక రుణ ప్రణాళికపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ వ్యవసాయ రంగానికి 4029.66 కోట్ల రూపాయల రుణాలు ఇవ్వాలని లక్ష్యం కాగా, 2331 కోట్ల 75 లక్షల రూపాయలు ఇచ్చి 58 శాతం సాధించడం జరిగిందని దీనిని ఈ వానాకాలంలో పెంచాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. పంట రుణాలు కింద 2951 కోట్లకు గాను 1451 కోట్లు మాత్రమే ఇచ్చారని, ఇప్పటివరకు రుణాలు పొందని రైతులను గుర్తించి వారికి ఈ వానాకాలంలో రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. వ్యవసాయ కాల పరిమితి రుణాలు, వ్యవసాయ మౌలిక సదుపాయాలకు సంబంధించిన రుణాలతో పాటు, ప్రాధాన్యత రంగాలకు ఎక్కువగా లోన్లు ఇచ్చే విషయంపై బ్యాంకులు దృష్టి సారించాల్సిందిగా ఆయన చెప్పారు. 2022,23 ఆర్థిక సంవత్సరపు వార్షిక రుణ ప్రణాళికకు సంబంధించి మొత్తం 5055 కోట్లకు గాను 4911 కోట్ల 47లక్షల పంపిణీ చేసి 97 శాతం లక్ష్యాలు సాధించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పీఎం ఈజిపి, ఎస్సీ కార్పోరేషన్, ఓబిఎమ్ఎస్‌లలో పెండింగ్‌లో ఉన్న రుణాలను సైతం వెంటనే మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు. స్టార్ట్ ఆఫ్ ఇండియా, స్టాండర్డ్ ఇండియా రుణాలను వేగవంతం చేయాల్సిందిగా ఆదేశించారు. డైరీ కింద ముందుగా లబ్దిదారులను గుర్తించివారి ద్వారా దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌కి సంబంధించి అమలు చేసే రుణాలలో ఇంకా 2018,19 యూనిట్లు గ్రౌండ్ కావాల్సిందని వాటిని వెంటనే గ్రౌండ్ చేయాలని వచ్చే సమీక్ష నాటికి వాటిపై సమీక్ష లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో పాటు, బ్యాంకర్లను ఆదేశించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు సంబంధించి తిరిగి చెల్లించాల్సిన రుణాలను జీరో శాతానికి తీసుకురావాల్సిందిగా చెప్పారు. ప్రజల సౌకర్యార్థం అవసరమైన గ్రామాలలో బ్యాంకు బ్రాంచీలను ప్రారంభించాలని ఇందుకుగాను అన్ని బ్యాంకు బ్రాంచీలు వారి పరిధిలోని గ్రామాలలో ముందుగా ఆధీనం చేసి అవసరమైన చోట బ్యాంకులు ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎల్‌డిఎం భాస్కర్, నాబార్డు డిప్యూటి మేనేజర్ డివిజనల్ అచల్, ఆర్‌బిఐ, ఎల్‌బిఓ దేబోజిత్ బారువా, ఎపిజివిబి రీజినల్ మేనేజర్ సుభాష్, యుబిఐ డిప్యూటి రీజినల్ హెడ్ శ్రీనివాసమూర్తి, ఎస్‌బిఐ సీఎం నర్మద, ఇతర బ్యాంకుల కో ఆర్డినేటర్లు అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

# ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే పల్లెలవైపు పయనం

- మన పల్లెలు దేశానికి ఆదర్శం.. ప్రగతి బాటలో పల్లెలు
- ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు
- గ్రామాలలో మెరుగుపడ్డ పారిశుద్ధ్యం
- హరితహారంతో పల్లెల్లో పచ్చదనం
- పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి



పల్లెబాట కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి

**మహ్మదాబాద్, మే 19 ప్రభాతవార్త:** మన పల్లెలు దేశానికి ఆదర్శమని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు గ్రామాల్లో మెరుగుపడ్డ పారిశుద్ధ్య హరిత హారంతో గ్రామాల్లో పచ్చదనం కోట్ల రూపాయలతో గ్రామాలు అభివృద్ధి చెందే దిశగాప్రభుత్వం పని చేస్తుందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పల్లెబాట కార్యక్రమంలో భాగంగా మహ్మదాబాద్ మండలంలోని ఎల్కిచెరువు తండా నంచర్ల ముందలి తండా, అన్నారెడ్డిపల్లి, మహ్మదాబాద్, చిన్నాయపల్లి, మంగంపేట తండా, షేక్‌పల్లి గ్రామాలలో పల్లె బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం వచ్చాక గ్రామాల రూపురేఖలు మారాయని గ్రామాలలో ఎక్కడ చూసినా పచ్చదనం పరిశుభ్రత ఉండేందుకు ప్రతి గ్రామంలో చెత్త సేకరణకు ట్రాక్టర్లు రోడ్లపై చెత్త వేయకుండా డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం జరిగిందని సెగ్రిగేషన్ షెడ్ల ద్వారా సేంద్రీయ ఎరువులు తయారు చేయడం జరుగుతుందని ప్రతి కాలనీ గుండా సిసి రోడ్లు రైతుబంధు ద్వారా రైతులకు లబ్ధి, దివ్యాంగులకు పెన్షన్లు వితంతువులకు, వృద్ధులకు పెన్షన్లు ప్రతిఇంట్లో ఆడబిడ్డకు అండగా ఉండేందుకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని దేశంలో ఎక్కడ లేని విధంగా దళితులకు దళితబంధు పథకం అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని వచ్చే నెలలో విడతల వారిగా ప్రతి గ్రామంలో ఇల్లులేని వారికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని రైతులకు లక్ష రుణమాఫీ చేయడం కూడ జరుగుతుందని మండల కేంద్రం నుండి ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం ఉండేలా బిటి రోడ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఇంటికి ఏదో ఒక రూపకంగా ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలం అందిందని తెలిపారు. జడ్పీటిసి మాచారం శ్రీనివాస్‌రెడ్డి, పిఏసిఎస్సీ వైస్ ఛైర్మన్ గిరిమోని లక్ష్మినారాయణ, మహ్మదాబాద్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి, గండీడ్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెంటెనాయక్, నీలేష్, సర్పంచ్ భామినిభాయ్, సర్పంచ్‌లు పార్వమ్మ, మధులత, గీతపాండు, ఖజా అసిబుద్దిన్, సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపాల్‌రెడ్డి, బెస్త రాజేశ్వర్, మహ్మదాబాద్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి మక్బుల్, రవిందర్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బబ్లునాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వ పథకాలు

● అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం, జిల్లా జడ్పీ ఛైర్మన్ సరిత



కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం, జిల్లా జడ్పీ ఛైర్మన్ సరిత

**మానవపాడు, మే 19 ప్రభాతవార్త:** శుక్రవారం మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే జడ్పీ ఛైర్‌సర్సన్ 20 చెక్కులకు గానుమొత్తం రూ 20,02,320 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం అనేది ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలో పుట్టింది. నిరుపేద ఆడపడుచులకు పెద్దన్నయ్యలా ఒక మేనమామగా అండగా నిలిచారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. కళ్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడబిడ్డల పెండ్లికి రూ. 1,00,116 వేల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుటుందని వివరించారు. అదేవిధంగా నిన్న రాష్ట్ర క్యాబినెట్‌లో కుల వృత్తులు చేసే వారి కొరకు ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# మతోన్మాదంను ఎదుర్కోవడమే తక్షణ కర్తవ్యం

## సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్



మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్

**ఉండవల్లి, మే 19 ప్రభాతవార్త:** శుక్రవారం మండల పరిధిలో అలంపూర్ చౌరస్తాలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తలకు ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్ర, దేశ రాజకీయాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించడం జరిగింది. అందులో భాగంగా సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ, దేశంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ కాలం గడుపుతుందని, ప్రజా సమస్యలు పక్కదోవ పట్టించి మతాల మధ్య కులాల మధ్య ప్రాంతాల మధ్య ద్వేషాలు పెంచుతుందన్నారు. రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ, ప్రజల నడ్డి విరుస్తున్నదని అన్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రతి మనిషికి 15 లక్షల రూపాయలు అకౌంట్‌లో వేస్తామని చెప్పి తొమ్మిది సంవత్సరాలుగా వస్తున్నప్పటికి 15 లక్షలు కాదు కదా 15 రూపాయలు కూడా ఇవ్వలేదన్నారు. మన రాష్ట్రంలో కూడా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మాట్లాడుతూ మసీదులు తవ్వితే, శివలింగాలు వస్తే మాకు శవాలు వస్తే మీకు అంటూ ప్రజల మధ్య చిచ్చు పెట్టే ఇలాంటి పార్టీల పట్ల ప్రజలు అప్రమతతంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఆర్.దేవదాసు, రాజు, సింగరాజు మద్దిలేటి, జికె ఈదన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఉపాధి హామీ కూలీల పెండింగ్ బకాయిలు ఇవ్వాలి

**అమరచింత, మే 19 ప్రభాతవార్త :** ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీల పెండింగ్ బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అమరచింత మండల అధికారి లక్ష్మయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు పనులు చేసి నెలలు గడుస్తున్న అధికారులు కూలీల డబ్బులు చెల్లించం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పని ప్రదేశంలో టెంటు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఓఆర్ఎస్‌ప్యాకెట్లుపంపిణీ చేయాలని ఉన్నా అధికారులు అమలు చేయడం లేదని తక్షణమే అధికారులు ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో ఉదయం, సాయంత్రం కూలీల ఫొటోలు అప్‌లోడ్ చేసే నిబంధన కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయాలని గ్రామాలలో పని చేస్తున్న సీనియర్ మేటీలకు ఫీల్డ్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఇవ్వాలని ఆయ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్, బాలస్వామి, రమేష్, కృష్ణయ్య, హన్మంతు, జి. కృష్ణయ్య పాల్గొన్నారు.



ఉపాధి హామీ పెండింగ్ బకాయిలు ఇవ్వాలని సీనియర్ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



**అమరచింత, మే 19 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో విఆర్ఎల సమస్యలను పరిష్కరిస్తామని ఆరోపించడం పట్ల శుక్రవారం అమరచింత మండల తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రికి విఆర్ఎలు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విఆర్ఎల సంఘం మండల అధ్యక్షులు మహిమూద్, మునిస్వామి మాట్లాడారు. విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా 83 రోజుల సమ్మె ఫలితంగా విఆర్ఎలకు పేస్కేలు, ప్రమోషన్లు వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రభుత్వం చెప్పడం అభినందనీయమని వారు అన్నారు. కార్యక్రమంలో విఆర్ఎలు వెంకటన్న, హన్మంతు, అర్జున్, ఆంజనేయులు, రాజు, విష్ణు, గాయత్రి, శ్రీను, రవికుమార్, నారాయణ, ఆయా గ్రామాల విఆర్ఎలు పాల్గొన్నారు.